



# కరపత్రం

SINCE 2014

ఆదివారం అక్టోబరు 26 2025 | సంపుటి : 2 | సంచిక : 24 | - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ | పేజీలు :4





## 14వేల అంగన్వాడీ టీచర్ హెల్పర్ల నియామకం

- గ్రేడ్ వన్ సూపర్‌వైజర్లకు నియామక పత్రాల అందచేత
- వెల్లడించిన మంత్రి సీతక్క

**హైదరాబాద్,అక్టోబర్25 :** త్వరలో 14వేల అంగన్వాడీ టీచర్ హెల్పర్ల నియామకాన్ని చేపట్టబోతున్నామని మంత్రి సీతక్క స్పష్టం చేశారు. మహిళా శిశు సంక్షేమాన్ని తమ ప్రభుత్వం ప్రాధాన్యతగా ఎంచుకుందని మంత్రి సీతక్క వ్యాఖ్యానించారు. ఎన్నో సవాళ్లు ఉన్నా ఆకాశాన్ని చీల్చుకొని అంతరిక్షం వరకు మహిళలు చేరుకుంటున్నారని ఉద్ఘాటించారు. ఐసీడీఎస్ సేవలకు భారతదేశంలో దివంగత మాజీ ప్రధానమంత్రి ఇందిరా గాంధీ ప్రాణం పోశారని నొక్కిచెప్పారు. మహిళా శిశు సంక్షేమ శాఖలో గ్రేడ్ వన్ సూపర్‌వైజర్లుగా నియమితులైన అభ్యర్థులకు నియామక పత్రాలని శనివారం మంత్రి సీతక్క అందజేశారు. ఈ సందర్భంగా గ్రేడ్ వన్ సూపర్‌వైజర్లుగా నియమితులైన అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారితో మంత్రి సీతక్క ముచ్చటించారు. ఈరోజు 181 మంది సూపర్‌వైజర్లుగా నియామక పత్రాలు అందుకున్నారని చెప్పుకొచ్చారు. వేల మందితో పోటీపడి మీరు ఈ కొలువులు సాధించారని తెలిపారు. మీ నిరీక్షణలు ఫలించాయని అన్నారు. మీ ఉద్యోగ కలలను సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం నెరవేర్చిందని ఉద్ఘాటించారు. ప్రజల ఆశలు, అవసరాల మేరకు మీ వృత్తి ధర్మం ఉండాలని సూచించారు. ఉక్కు మహిళ ఇందిరాగాంధీ ప్రతి మహిళకు గౌరవం, ప్రతి చిన్నారికి సంరక్షణ ఉండాలనే లక్ష్యంతో ఐసీడీఎస్ సేవలను, అంగన్వాడీ కేంద్రాలను ప్రారంభించారని గుర్తుచేశారు.

## చొరబాటుదారులను ఉపేక్షించేది లేదు

### బీహార్ ప్రచారంలో అమిత్ షా స్పష్టీకరణ




**పాట్నా,అక్టోబర్25 :** బిహార్‌లో అసెంబ్లీ ఎన్నికల ప్రచారం జోరందుకుంది. ఖగడియా జిల్లాలో అధికార, ప్రతిపక్ష నేతలు నేడు పోటాపోటీ ప్రచార సభలు నిర్వహించారు. రాష్ట్రంలో ఓటర్ల జాబితా 'ప్రత్యేక సమగ్ర సవరణ' ను వ్యతిరేకించిందంటూ 'ఇండియా' కూటమిపై కేంద్రమంత్రి అమిత్ షా విరుచుకుపడ్డారు. ప్రతి ఒక్క చొరబాటుదారుడిని గుర్తించి, వారి స్వదేశానికి తరలిస్తామన్నారు. బిహార్‌లో జంగల్‌రాజ్ తిరిగి వస్తుందా? లేదా రాష్ట్రం అభివృద్ధి మార్గంలో కొనసాగుతుందా? అనేది ఈ ఎన్నికలు నిర్ణయిస్తాయన్నారు.
చొరబాటుదారులను కాపాడేందుకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఎన్ని యాత్రలైనా నిర్వహించ నివ్వండి. ఏం చేసినా.. వారిని ఆయన రక్షించలేరు. ప్రతి ఒక్క చొరబాటుదారుడిని గుర్తిస్తాం. ఓటరు జాబితా నుంచి పేరును తొలగిస్తాం. వారి స్వదేశానికి పంపిస్తాం అని అమిత్ షా స్పష్టం చేశారు. ఆర్జేడీ చీఫ్ లాలూ ప్రసాద్ యాదవ్ కేవలం తన కుటుంబ ప్రయోజనాలపైనే దృష్టి సారించారని ఆరోపించారు. ప్రధాని నరేంద్ర మోదీ, సీఎం నీతీశ్‌కుమార్ మాత్రం రాష్ట్ర సమగ్రాభివృద్ధిని కాంక్షిస్తున్నట్లు తెలిపారు. ఆర్జేడీ పాలనలో హత్యలు, దోపిడీలు తదితర అనేక నేరాలు యథేచ్ఛగా జరిగాయని, కానీ.. ఎన్డీయే హయాంలో
నేరాల సంఖ్య గణనీయంగా తగ్గిందని చెప్పారు. జంగల్‌రాజ్ తిరిగి రావాలని రాష్ట్ర ప్రజలు కోరుకోవడం లేదన్నారు. ఇదిలావుంటే కేవలం ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకే ఎన్నికల్లో పోటీ చేయడం లేదని, బిహార్ నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్ తెలిపారు. ప్రతిపక్ష కూటమి అధికారంలోకి వస్తే.. ప్రతి కుటుంబానికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించేందుకు 20 రోజుల్లోపు చట్టం తీసుకొస్తామన్నారు. 20 నెలల్లో నియామకాలు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఖగడియాలోని గోగ్రీలో నిర్వహించిన ప్రచార సభలో ఆయన ఈమేరకు ప్రసంగించారు. బిహార్‌ను నంబర్ వన్‌గా మార్చేందుకు.. పెట్టుబడులు తీసుకురావడం, విద్యను ప్రోత్సహించడం, వైద్య సౌకర్యాలను మెరుగుపర్చడం అవసరమని పేర్కొన్నారు.




## వైన్ షాపుల డ్రాకు హైకోర్టు గ్రీన్ సిగ్నల్

- మద్యం షాపుల డ్రాకు తొలగిన అడ్డంకులు
- 27న యథావిధిగా కలెక్టర్ల సమక్షంలో డ్రాలు
- ఏర్పాట్లు చేసుకోవాలని ఎక్సైజ్ శాఖ ఆదేశాలు

**హైదరాబాద్,అక్టోబర్25 :** తెలంగాణలో మద్యం షాపుల డ్రాకు అడ్డంకులు తొలగిపోయాయి. వైన్ షాపుల డ్రాకు హైకోర్టు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.



## ఇంటర్ విద్యావిధానంలో మార్పులు

- వచ్చే ఏడాది నుంచే అమల్లోకి కొత్త సిలబస్
- ఫిబ్రవరి 18 నుంచి ఇంటర్ పరీక్షలు

02

**హైదరాబాద్,అక్టోబర్25 :** తెలంగాణలో ఇంటర్మీడియట్ పరీక్షల షెడ్యూల్ విడుదలయ్యింది. 2026 ఫిబ్రవరి 25 వ తేదీ నుంచి మార్చి 18 వ తేదీ వరకు పరీక్షలు నిర్వహిస్తామని ఇంటర్ బోర్డు సెక్రటరీ కృష్ణ ఆదిత్య శనివారం ప్రకటించారు.




## తన ఓటమికి కుట్ర ఉందో లేదో చెప్పాలి

- కుట్రలు చేసే నన్ను బయటకు గెంటేసారు
- హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ విఫలం
- అమరుల కుటుంబాలకు సరైన గౌరవం దక్కలేదు
- నిజామాబాద్‌లో ప్రారంభమైన జాగృతి జనంబాటలో కవిత

**నిజామాబాద్,అక్టోబర్25 :** గత 20 ఏళ్లుగా కేసీఆర్, భారత రాష్ట్రసమితి పార్టీ కోసం పని చేశానని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. అయితే తనను కుట్రలతో బయటకు పంపారని అన్నారు. శనివారం జాగృతి జనం బాటను నిజామబాద్ నుంచి ప్రారంభించారు. ఇవాళ నిజామాబాద్ జిల్లా, నవీపేట్ మండలం యంచ గ్రామంలో ఆమె పర్యటించి ప్రారంభ కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. నిజామాబాద్‌లో తాను ఓటమి పాలవ్వడం వెనుక కుట్ర ఉందో లేదో భారత రాష్ట్ర సమితి పార్టీ కార్యకర్తలు ఆలోచించాలన్నారు. ఇంటి గుట్టు బయటపెట్టి..

## చిరు అనుమతి లేకుండా ఫోటోలు పేర్లు వాడరాదు

- హైదరాబాద్ సిటీసివల్ కోర్టు ఉత్తర్వులు జారీ
- పోస్టులు, వీడియోలు క్రియేట్ చేసిన 30మందికి నోటీసులు

**హైదరాబాద్,అక్టోబరు25 :** అగ్ర కథానాయకుడు చిరంజీవి అనుమతి లేకుండా ఆయన పేరు, ఫొటో, వాయిస్‌లను వాడకూడదని హైదరాబాద్ సిటీ సివిల్ కోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. సామాజిక మాధ్యమాల వేదికగా తమ పేరు, ఫొటోలను దుర్వినియోగం చేస్తున్నారంటూ పలువురు అగ్ర నటులు న్యాయస్థానాలను ఆశ్రయిస్తున్న సంగతి తెలిసిందే.






## కర్నూలు బస్సు దుర్ఘటనలో వీడిన మిస్టరీ

- ప్రమాదానికి ముందే బైకర్ పడిపోయినట్లు గుర్తింపు
- బైకును తీసే లోపే లాక్కెళ్లిన బస్సు.. అంతలోనే ప్రమాదం
- వివరాలు వెల్లడించిన కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్

2 లో




## కాంగ్రెస్‌ను ఓడిస్తేనే బుద్ధి వస్తుంది

- జూబ్లీహిల్స్ నుంచే బీఆర్ఎస్ జైత్రయాత్ర సాగాలి
- లేదంటే అదే నిర్లక్ష్యంతో పాలన సాగిస్తారు
- పార్టీలో చేరిన వారితో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్

**హైదరాబాద్,అక్టోబరు25:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ అన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు ఎందుకు నెరవేర్చడం లేదని ప్రశ్నించారు. రెండేళ్లలో కేసీఆర్‌ని తిట్టడం తప్ప సీఎం రేవంత్‌రెడ్డి తెలంగాణకు ఏమి చేశారని నిలదీశారు. రాష్ట్రంలో ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పే సమయం వచ్చిందని కేటీఆర్ అన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ జైత్రయాత్ర ప్రారంభం అవుతుందని చెప్పారు. మోసాన్ని మోసంతోనే జయించాలని కేటీఆర్ పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని షేక్‌పేట్ డివిజన్ బీజేపీ పార్టీ మాజీ అధ్యక్షుడు తోట మహేష్ ముదిరాజ్, తన అనుచరులతో కలిసి శనివారం తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా తోట మహేష్‌తో పాటు ఆయన అనుచరులకు కేటీఆర్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరంమీడియాతో కేటీఆర్ మాట్లాడారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఉప ఎన్నికలో హామీలిచ్చి ఒక్క పైసా కూడా సీఎం రేవంత్‌రెడ్డి ఇవ్వలేదని ఫైర్ అయ్యారు. ఓటు కోసం కాంగ్రెస్ నేతలు ప్రమాణం చేస్తారని.. ఆ తర్వాత పట్టించుకోరని ఎద్దేవా చేశారు. మళ్లీ కేసీఆర్‌ని అధికారంలోకి తెచ్చుకోవటానికి..

2లో..

## నిబంధనలకు విరుద్ధంగా బీఆర్ఎస్ ప్రచారం

- సొంత పత్రిక,ఛానల్‌లో విచ్చలవిడి ప్రసారాలు
- ఎన్నికల అధికారికి ఫిర్యాదు చేసిన కాంగ్రెస్




**హైదరాబాద్,అక్టోబర్25 :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక పోలింగ్ దగ్గర పడుతున్న కొద్దీ రాజకీయం మరింత రసవత్తరంగా మారుతోంది. నామినేషన్ల పక్రియ ముగియగా.. ఇప్పుడు ప్రచార పర్వం ఊపందు కుంది. నియోజకవర్గ పరిధిలో అధికార బీఆర్ఎస్..

## బంగాళాఖాతంలో కొనసాగుతున్న వాయుగుండం

- రాష్ట్రంలో భారీ నుంచి అతిభారీ వర్షాలకు అవకాశం
- తెలంగాణలోని ప్రాంతాలకు కూడా వర్షప్రభావం
- మంగళవారం నాటికి తీవ్ర తుపాన్‌గా మారే ప్రమాదం



**అమరావతి,అక్టోబరు25** ఆగ్నేయ బంగాళాఖాతంలో వాయుగుండం కొనసాగుతోందని.. దీని ప్రభావంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురుస్తాయని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ వెల్లడించారు.

# తన ఓటమికి కుట్ర ఉందో లేదో చెప్పాలి

మొదటిపేజీ తరువాయి

కుట్ర చేసి నన్ను బయటకి పంపించారు. ఇప్పుడు నా దారి నేను వెతుక్కుంటున్నా. ఈ జిల్లా బిడ్డగా, కోడలిగా మీ ఆశీర్వాదం కోసం వచ్చా. 27 ఏళ్ల వయస్సులో ఉద్యమంలోకి వచ్చా. ఎన్ని కష్టాలు ఎదురైనా సరే సహనంతో ఎదురు చూశానని అన్నారు. నేను భారత రాష్ట్రసమితి పార్టీకి వ్యతిరేకంగా ఏమీ చేయలేదు. కానీ, కుట్ర చేసి నన్ను బయటకు పంపించారు. ఏం కుట్ర జరిగిందో పిల్లల్ని అడిగినా చెబుతారు. ఎన్ని అవమానాలు జరిగినా భరించాను. ఈ సమయంలో ఆశీర్వాదం కావాలని మీ ముందుకొచ్చానని అన్నారు. తొలి అడుగు మన గడ్డ మీద నుంచే వేయాలని వచ్చాను. గత 10 ఏళ్లలో మనం కొంత సాధించుకున్నాం. కానీ, అమర వీరుల కుటుంబాలకు దక్కాల్సిన గౌరవం, న్యాయం దక్కలేదు. వాటికోసం పోరాటం చేయాల్సిన అవసరం ఉంది. జనం బాటలో మేధావులు, విద్యార్థులు సహా అన్ని వర్గాలతో మాట్లాడతాను. అందర్నీ భాగస్వాములను చేస్తాను. ప్రతి ఒక్కరికీ ఆత్మగౌరవంతో కూడిన అభివృద్ధి కావాలని నేను కోరుతున్నానని కవిత అన్నారు. ఇదే సందర్భంగా కాంగ్రెస్ ఇచ్చిన హామీలపైనా నిలదీశారు. రైతన్నలకి ఎకరాకి 50 వేలు నష్టపరిహారం, ఆడబిడ్డలకు తులం బంగారం, పింఛన్ల పెంపు ఎప్పుడిస్తారంటూ తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. . రేవంత్ రెడ్డి ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే గోదావరి పరివాహక ప్రాంతంలో పంటలు నీట మునిగాయని కవిత ఆరోపించారు. తెలంగాణలోని 9 గ్రామాల్లో ఐదు వేల ఎకరాలకు పైగా పంట నష్టం వాటిల్లిందన్న కవిత, వరద పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షించి నీటిని విడుదల చేసి ఉంటే, రైతులకు నష్టం జరిగేది కాదన్నారు. అధికారులు, మంత్రులు చేసిన పాపం, రైతులకు శాపంగా మారిందని ఆమె వాపోయారు. రైతులకు యూరియా సైతం అందించలేని అసమర్ధ ప్రభుత్వమిదని, బోనస్, మద్దతు ధర ఇవ్వకుండా రైతులను అడుగడుగునా ఇబ్బందులకు గురిచేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ÷రిళిదావరి పరివాహక ప్రాంతాల్లో మరో మారు పంట నష్టం పై సర్వే నిర్వహించాలని ఎమ్మెల్సీ కవిత డిమాండ్ చేశారు. 'ఎకరానికి 50 వేల రూపాయల నష్టపరిహారం రైతులకు అందించాలి. వరద ముంపు ప్రాంతాలను జిల్లా కలెక్టర్ సందర్శించి నష్టాన్ని అంచనా వేయించాలి. రైతుల సమస్యలను రాజకీయంగా చూడకుండా.. ఆదుకునేందుకు ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, మంత్రి తుమ్మల కృషి చేయాలి. ఆడబిడ్డలకు తులం బంగారం, పింఛన్ల పెంపు ఎప్పుడు ఇస్తారని ప్రశ్నించారు. మాజీ ఎమ్మెల్యే షకీల్ రైతుల పక్షాన పోరాటం చేయాలని కవిత డిమాండ్ చేశారు. తెలంగాణ ఉద్యమాన్ని స్ఫూర్తిగా తీసుకొని ప్రజా సమస్యలపై నిరంతర పోరాటం చేస్తానని ఈ సందర్భంగా కవిత అక్కడి ప్రజలకు మాటిచ్చారు. కవిత రాకతో యంచ జనసంద్రంగా మారింది.

# ఇంటర్ విద్యావిధానంలో మార్పులు

మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా పలు కీలక విషయాలను ఆయన మీడియాకు తెలిపారు. ఇంటర్మీడియట్ ఫస్ట్ ఇయర్‌లో కూడా ల్యాబ్స్, ప్రాక్టికల్స్ ఎగ్జామ్స్ ఉంటాయని, ఇంగ్లీష్‌లో ఉన్నట్లుగానే మిగతా భాషల్లోనూ ప్రాక్టీకల్స్ నిర్వహిస్తామని వెల్లడించారు. 12 ఏళ్ల తర్వాత ఇంటర్ సిలబస్‌లో మార్పులు జరగబోతున్నట్లు తెలిపారు. మ్యాథ్స్, ఫిజిక్స్ , కెమిస్ట్రీ, బోటనీ, జువాలజీ సిలబస్ మారబోతున్నట్లు ఇంటర్ బోర్డు కార్యదర్శి వివరించారు. తెలంగాణ రాష్ట్రంలో ఇంటర్ విద్యా విధానంలో మార్పులతో పాటు పరీక్షల తేదీలను ఇంటర్ బోర్డు సెక్రటరీ కృష్ణ ఆదిత్య విడుదల చేశారు. ఇంటర్ మొదటి సంవత్సరంలో కూడా ల్యాబ్స్ , ప్రాక్టికల్ ఎగ్జామ్స్ ఉంటాయి.. అలాగే, ఇంటర్ సిలబస్ లోనూ మార్పులు చేసినట్లు ప్రకటించారు. 12 సంవత్సరాల తర్వాత మ్యాథ్స్, ఫిజిక్స్ కెమిస్ట్రీ, బొటనీ, జువాలాజీలో సిలబస్ లో మార్పులు జరిగాయని ప్రకటించారు. హ్యుమానిటీస్ స్జబెక్టుల్లో యాక్టివిటీ బేస్డ్ సిలబస్ ఏప్రిల్ మొదటి వారంలో బుక్స్ అందుబాటులోకి వస్తాయని ఇంటర్ బోర్డు సెక్రటరీ వెల్లడించారు. అలాగే, కొత్త కోర్స్ కోర్స్ ను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు ఇంటర్ బోర్డు సెక్రటరీ కృష్ణ ఆదిత్య చెప్పుకొచ్చారు. ఇంగ్లీష్ లో ఉన్నట్టు గానే మిగతా లాంగ్వేజెస్ లోనూ ప్రాక్టికల్స్ ఉంటాయి. ఇకపై 80 మార్కులు ఎక్స్‌టర్నల్, 20 మార్కులు ఇంటర్నల్ మార్కులుగా ఉంటాయన్నారు. ల్యాబ్ ప్రాక్టికల్స్ ప్రతి సంవత్సరం 15 మార్కుల చొప్పున నిర్వహించనున్నారు. అంతేకాకుండా, ఫిబ్రవరి 25వ తేదీ నుంచి మార్చి 18 వరకు ఇంటర్ పరీక్షలు జరగనున్నట్లు ఇంటర్ బోర్డు సెక్రటరీ కృష్ణ ఆదిత్య తెలిపారు.

# వైన్ షాపుల డ్రాకు హైకోర్టు గ్రీన్ సిగ్నల్

మొదటిపేజీ తరువాయి

దీంతో అక్టోబర్ 27న యధావిధిగా మద్యం షాపుల డ్రా ప్రక్రియను ఎక్సైజ్ శాఖ నిర్వహించనుంది. కాగా, వైన్ షాపుల కేటాయింపు కోసం గడువు ముగిసిన తర్వాత కూడా దరఖాస్తులు తీసుకున్నారని పేర్కొంటూ ఐదుగురు మద్యం వ్యాపారులు హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై శనివారం హైకోర్టు విచారణ చేపట్టింది. ఈ నెల 18వ తేదీ వరకు ఉన్న మద్యం టెండర్ల గడువును 23వ తేదీ వరకు పెంచారని పిటిషనర్ తరఫు న్యాయవాదాలు హైకోర్టుకు తెలిపారు. 23వ తేదీకి పెంచడం వల్ల ఐదువేలకు పైగా దరఖాస్తులు అదనంగా వచ్చాయని వివరించారు. ఇది తెలంగాణ ప్రోహిబిషన్ ఎక్సైజ్ యాక్ట్ నిబంధనలకు విరుద్ధమని పేర్కొన్నారు. ఆర్టికల్ 12 (5) ప్రకారం గడువు పెంచడానికి అవకాశం లేదని పిటిషనర్ తరఫు న్యాయవాది వివరించారు. ఈ నెల 23న జరగాల్సిన లక్కీ డ్రాను కూడా 27వ తేదీకి పొడిగించారని తెలిపారు. ప్రభుత్వం తరుపున అడిషనల్ అడ్వొకేట్ జనరల్ వాదనలు వినిపిస్తూ.. గడువు పెంచడం అనేది తెలంగాణ ప్రభుత్వ విధాన పరమైన నిర్ణయమని తెలిపారు. గడువు పెంచే అధికారం ప్రభుత్వానికి ఉంటుందని వివరించారు. ఇరు పక్షాల వాదనలు విన్న హైకోర్టు ప్రభుత్వ వాదనలతో ఏకీభవించింది. ఈ మేరకు మద్యం దుకాణాల డ్రా పక్రియ నిర్వహించేందుకు ప్రభుత్వానికి అనుమతి ఇచ్చింది. హైకోర్టు నుంచి మద్యం షాపుల డ్రాకు అనుమతి రావడంతో డ్రా పక్రియ

ఏర్పాట్లను చేసుకోవాల్సిందిగా ఎక్సైజ్ కమిషనర్ హరికిరణ్ అధికారులను ఆదేశించారు. కమిషనర్ ఆదేశాల మేరకు 27న మద్యం షాపుల డ్రాకు ఎక్సైజ్ శాఖ అధికారులు ఏర్పాట్లు మొదలుపెట్టారు. జిల్లా కలెక్టర్ల చేతుల మీదుగా సోమవారం ఉదయం 11 గంటలకు మద్యం షాపుల డ్రా ప్రకియ నిర్వహించ నున్నారు. కాగా, తెలంగాణలోని 2620 మద్యం షాపులకు 95,137 దరఖాస్తులు వచ్చాయి. మద్యం షాపులకు వచ్చిన దరఖాస్తులను డ్రా పద్దతిలో ఎంపిక చేసి లైసెన్స్‌లు జారీ చేయనున్నారు. డ్రా ఏర్పాట్లను పూర్తి చేయాల్సిందిగా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కమిషనర్ సి. హరికిరణ్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. తెలంగాణ రాష్ట్రంలోని మొత్తం 2,620 మద్యం షాపుల కోసం భారీ స్థాయిలో 95,137 దరఖాస్తులు వచ్చాయి. జిల్లాల వారీగా ఈ నెల 27న ఉదయం 11 గంటలకు దరఖాస్తుదారులు, ప్రజల సమక్షంలో జిల్లా కలెక్టర్ల చేతుల మీదుగా మద్యం షాపుల డ్రా పక్రియ కొనసాగనుంది. ఈ డ్రా ద్వారా కొత్త లైసెన్స్‌దారుల ఎంపిక జరగనుంది. అదిలాబాద్‌లో 40 మద్యం షాపులకు 771 దరఖాస్తులు, కోమురం భీం అసిఫాబాద్‌లో 32 షాపులకు 680, మంచిర్యాలలో 73 షాపులకు 1712, నిర్మల్‌లో 47 షాపులకు 3002, జగిత్యాలలో 71 షాపులకు 1966, కరీంనగర్‌లో 94 షాపులకు 2730, పెద్దపల్లి 77 షాపులకు 1507, రాజన్న సిరిసిల్లలో 48 షాపులకు 1381, ఖమ్మంలో 122 షాపులకు 4430, కొత్తగూడెం 88 షాపులకు 3922, జోగులాంబ గద్వాలలో 36 షాపులకు 774, మహబూబ్‌నగర్‌లో 90 షాపులకు 2487, నాగర్‌కర్నూల్‌లో 67 షాపులకు 1518, వనపర్తిలో 37 షాపులకు 757, మెదక్‌లో 49 షాపులకు 1920, సంగారెడ్డి 101 షాపులకు 4432, సిద్దిపేటలో 93 షాపులకు 2782, నల్లగొండ 155 షాపులకు 4906, సూర్యపేట్‌లో 99 షాపులకు 2771, యాదాద్రి భువనగరిలో 82 షాపులకు 2776, కామారెడ్డి 49 షాపులకు 1502, నిజామాబాద్ 102 షాపులకు 2786, మల్కాజిగిరిలో 88 షాపులకు 5168, మేడ్చల్‌లో 114 షాపులకు 6063, సరూర్‌నగర్‌లో 134 షాపులకు 7845, శంషాబాద్‌లో 100 షాపులకు 8536 వికారాబాద్ 59 షాపులకు 1808, జనగామాలో 47 షాపులకు 1697, భూపాలపల్లి 60 షాపులకు 1863, మహాబూబబాద్‌లో 59 షాపులకు 1800, వరంగల్ రూరల్‌లో 63షాపులకు 1958, వరంగల్ అర్బన్‌లో 65 షాపులకు 3175 దరఖాస్తులు వచ్చాయి.

# కాంగ్రెస్‌ను ఓడిస్తేనే బుద్ది వస్తుంది

మొదటిపేజీ తరువాయి

జూబ్లీహిల్స్ నుంచే జైత్రయాత్ర ప్రారంభం కావాలని మాజీ మంత్రి కేటీఆర్ పిలుపునిచ్చారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ గెలిస్తే తాము మోసం చేసినా తమకు ఓటు వేశారని.. ఆ పార్టీ నేతలు చెబుతారని ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి మంత్రులకి మధ్య సయోధ్య లేక కొట్టుకుంటున్నారని విమర్శించారు. కాంగ్రెస్ నేతలు జాదూగాళ్లు అని దెప్పిపొడిచారు. అన్ని మతాల వారిని, అన్నివర్గాల వారిని కాంగ్రెస్ మోసం చేసిందని ఆక్షేపించారు. మైనార్టీ సబ్ ప్లాన్ పెడతామన్నారని.. అది కూడా ఎందుకు పెట్టలేదని ప్రశ్నల వర్షం కురిపించారు. ఓటు అడగటానికి కాంగ్రెస్ నేతలు వస్తే బాకీ కార్డు చూపెట్టాలని సూచించారు. అవ్వా, తాతలకు రూ.4000 పెన్షన్ ఇస్తామని అన్నారని.. ఇచ్చారా అని నిలదీశారు. మహిళలకు రూ. 2500 ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు వాస్తవం కాలేదని, పేదల ఆశలు దెబ్బతిన్నాయని మండిపడ్డారు. కేసీఆర్ ప్రభుత్వం ఉన్నప్పుడు ప్రజల కష్టాలు తగ్గాయి. ఉచిత మంచినీళ్లు, బస్తీ దవాఖానాలు, రూ.5 భోజనం, పింఛన్లు, రంజాన్ తోఫాతో పాటు అనేక పథకాలు అమలు చేశారని కేటీఆర్ గుర్తుచేశారు. ఇప్పుడేమో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను బకాయిలతో ముంచేసింది. వృద్ధులు, రైతులు, మహిళలు అందరిని కాంగ్రెస్ మోసం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మేం మోసపోయాం.. కానీ ఇప్పుడు జూబ్లీహిల్స్ ప్రజలు మోసపోవద్దు. అందుకే మేం కూడా జూబ్లీహిల్స్‌కు వచ్చి ప్రచారం చేస్తామని గ్రామల నుంచి రైతులు, ప్రజలు చెబుతున్నారని అన్నారు. మోసాన్ని మోసంతోనే జయించాలి. ప్రజల నిజమైన అభివృద్ధి కోసం బీఆర్ఎస్‌ను మళ్లీ అధికారంలోకి తేవాలి. తెలంగాణలోని గరీబోళ్లు, కార్మికులు, రైతులు అందరూ జూబ్లీహిల్స్ వైపు చూస్తున్నారు. జైత్రయాత్ర ఇక్కడి నుంచే ప్రారంభమవుతుందని కేటీఆర్ స్పష్టం చేశారు. వచ్చే నెల 11న జరిగే పోలింగ్‌లో బీఆర్ఎస్‌కు ఓటు వేయాలని కేటీఆర్ కోరారు. మీ ఓటు తెలంగాణ భవిష్యత్తును నిర్ణయిస్తుంది. కేసీఆర్ పాలనలో సాధించిన అభివృద్ధిని కాపాడుకుందాం అని ఆయన పిలుపునిచ్చారు.

# చిరు అనుమతి లేకుండా ఫోటోలు పేర్లు వాడరాదు

మొదటిపేజీ తరువాయి

ముఖ్యంగా ఎఐ మార్ఫింగ్, వాయిస్ సింథసైజ్ ద్వారా ప్రతిష్ట దెబ్బతింటోందని నటీనటుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో చిరంజీవి హైదరాబాద్ సిటీ సివిల్ కోర్టును ఆశ్రయించారు. దీంతో కోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేస్తూ, చిరంజీవికి అనుకూలంగా తీర్పునిచ్చింది. టీఆర్పీ, లాభాల కోసం చిరంజీవి పేరును దుర్వినియోగం చేస్తే కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను ఆదేశించింది. ఎట్టి పరిస్థితుల్లో చిరంజీవి పేరును వాణిజ్య ప్రయోజనాల కోసం వినియోగించవద్దని హెచ్చరించింది. మార్ఫింగ్ చేసిన డిజిటల్ వేదికలపై ఆంక్షలు విధించింది. ఇప్పటికే ఇలాంటి పోస్టులు, వీడియోలను క్రియేట్ చేసిన 30 మందికి నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను అక్టోబర్ 27కి వాయిదా వేసింది. తాజాగా హైదరాబాద్ సీపీ సజ్జనార్ కలిసినప్పుడు ఇదే విషయమై చిరంజీవి ఫిర్యాదు చేశారు. దీనిని సమర్థంగా అమలులోకి తీసుకురావడానికి న్యాయ నిపుణుల సలహాలు కోరారు. ఇటువంటి ఉల్లంఘనలను అరికట్టేందుకు చట్టాలు మరింత కఠినంగా ఉండాల్సిన అవసరంపై ఇరువురు చర్చించారు. న్యాయస్థానంలో తనకు అనుకూలంగా తీర్పు రావడంలో కృషి చేసిన అడ్వకేట్ ఎస్.నాగేశ్ రెడ్డి, ఆయన బృందానికి చిరు ధన్యవాదాలు తెలుపుతూ ప్రకటన విడుదల చేశారు.

# కర్నూలు బస్సు దుర్ఘటనలో వీడిన మిస్టరీ

మొదటిపేజీ తరువాయి

తెలుగు రాష్ట్రాల్లో తీవ్ర విషాదం నింపిన కర్నూలు బస్సు ప్రమాద దుర్ఘటన మిస్టరీ వీడింది. బస్సు ప్రమాదంపై పోలీసుల దర్యాప్తులో కీలక విషయాలు వెల్లడయ్యాయి.
వేమూరి కావేరి ట్రావెల్స్ బస్సు ద్విచక్రవాహనాన్ని ఢీకొనడంతో మంటలు చెలరేగి 19 మంది మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ ప్రమాదంలో ద్విచక్రవాహనం నడిపిన శివశంకర్ అనే యువకుడు కూడా మృతి చెందాడు. అయితే, బైక్‌పై శివశంకర్ వెనుక కూర్చున్న వ్యక్తిని ఎర్రిస్వామిగా పోలీసులు గుర్తించారు. అతన్ని పలు కోణాల్లో ప్రశ్నించి కీలక ఆధారాలు సేకరించారు. కేసు వివరాలను కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మీడియాకు వెల్లడించారు. శుక్రవారం జరిగిన బస్సు ప్రమాద ఘటన దర్యాప్తులో భాగంగా బైక్ నడుపుతూ చనిపోయిన శివశంకర్‌తో పాటు వెనుకాల కూర్చున్న వ్యక్తి ఎర్రిస్వామి అలియాస్ నానిగా గుర్తించాం. అతన్ని పలు కోణాల్లో విచారించాం. ఎర్రిస్వామి, పల్సర్ బైక్ నడుపుతున్న శివశంకర్ ఇద్దరూ కలిసి లక్ష్మీపురం గ్రామం నుంచి అర్ధరాత్రి దాటిన తర్వాత సుమారు 2గంటలకు తుగ్గలికి బయల్దేరారు. మార్గ మధ్యలో అర్ధరాత్రి 2.24 గంటలకు కియాషోరూమ్ సమీపంలోని ఉన్న పెట్రోల్ బంక్ వద్ద రూ.300 పెట్రోల్ పోయించుకున్నారు. అక్కడి నుంచి బయల్దేరిన కొద్ది సేపటికే చిన్నటేకూరు సమీపంలో శివశంకర్ బైక్ నడుపుతూ స్కిడ్ అయి.. రోడ్డుకు కుడివైపు ఉన్న డివైడర్‌ను ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో శివశంకర్ అక్కడికక్కడే మృతి చెందాడు. బైక్‌పై వెనుక ఉన్న ఎర్రిస్వామి స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. రోడ్డు మధ్యలో పడి ఉన్న శివశంకర్‌ను పక్కకు తీసి, బైక్‌ను తీద్దామనుకునే సరికి అంతలోనే వేగంగా వచ్చిన బస్సు బైక్‌ను ఢీకొని కొద్ది దూరం ఈడ్చు కెళ్లింది. బస్సు కింద మంటలు రావడంతో ఎర్రిస్వామి భయపడి అక్కడి నుంచి తన స్వగ్రామం తుగ్గలి వెళ్లి పోయాడు. బస్సు ప్రమాద ఘటనపై ఉలిందకొండ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ కేసులో తదుపరి విచారణ కొనగిస్తున్నాం అని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు.

# నిబంధనలకు విరుద్దంగా బిఆర్ఎస్ ప్రచారం

మొదటిపేజీ తరువాయి

ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీలు హోరాహోరీగా ప్రచారం చేస్తున్నాయి. అయితే, బీఆర్ఎస్ ప్రచారం పర్వంపై కాంగ్రెస్ ఈసీని ఆశ్రయించింది. బీఆర్ఎస్ పార్టీ నేతలు ఎన్నికల నిబంధనలను ఉల్లంఘిస్తున్నారని ఆరోపిస్తూ ఈసీకి ఫిర్యాదు ఇచ్చారు. ఈ విషయంలోనే టీపీసీసీ మీడియా కమిటీ చైర్మన్ సామ రామ్మోహన్ రెడ్డి, ఇతర కాంగ్రెస్ నేతలు జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఆర్. వీ. కర్ణన్‌ను కలిశారు. మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ నిబంధనలకు విరుద్ధగా బీఆర్ఎస్ పార్టీ తమ స్వంత పత్రిక, మీడియాలో విచ్చలవిడిగా ప్రసారాలు చేస్తోందని ఆరోపిస్తూ ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన సామా రామ్మోహన్ రెడ్డి.. నిబంధనలకు విరుద్ధంగా బిఆర్ఎస్ పార్టీ తమ స్వంత పత్రికల్లో విచ్చల విడిగా ప్రచురిస్తున్న తప్పుడు వార్తలను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. ఎలక్షన్ కమిషన్ నియమావళి ఉల్లంఘన కింద పరిగణిస్తూ ఇవన్నీ కూడా బీఆర్ఎస్ అభ్యర్ధి ఖర్చుల కింద పరిగణించాలని ఫిర్యాదు చేశామన్నారు. మరే ఇతర పార్టీలకు సంభందించిన వార్తా కథనాలను బిఆర్ఎస్ పార్టీ అనుబంధ ప్రసార సాధనాల్లో ప్రచురించటం లేదన్నారు. కనీసం మీడియా విలువలను ఏమాత్రం పాటించకుండా నిస్సిగ్గుగా ఆ పత్రికలు వ్యవహరించటాన్ని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు సామ. తమ ఫిర్యాదును పరిగణనలోకి తీసుకుని ఉల్లంఘనలకు పాలుపడుతున్న బీఆర్ఎస్ పార్టీ అభ్యర్ధి పట్ల తగు చర్య తీసుకోవాలని జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారిని కోరామన్నారు.

# 14వేల అంగన్వాడీ టీచర్ హెల్పర్ల నియామకం

మొదటిపేజీ తరువాయి

అంగన్వాడీ కేంద్రాలకు తెలంగాణలోనే మొదటిసారిగా ప్రారంభించారని వివరించారు. 1970లో మహబూబ్‌గర్ జిల్లాలో ప్రయోగాత్మకంగా అంగన్వాడీ సేవలను ప్రారంభించారని తెలిపారు. అక్కడ సక్సెస్ కావడంతో దేశవ్యాప్తంగా అంగన్వాడీ సేవలను ఇందిరా గాంధీ విస్తరించారని పేర్కొన్నారు మంత్రి సీతక్క.
'అంగన్వాడీ హెల్పర్ నుంచి మహిళా శాఖ సెక్రెటరీ వరకు ఈరోజు కొలువులు ఉన్నాయంటే అదంతా ఇందిరాగాంధీ చలువే. అందుకే ప్రతి ఒక్క మహిళ ఇందిరా గాంధీకి రుణపడి ఉండాలి. మన రాష్ట్రంలో అంగన్వాడీ కేంద్రాలను పటిష్ట పరుస్తున్నాం. పౌష్టికాహారానికే అంగన్వాడీ కేంద్రాలను పరిమితం చేయకుండా.. ప్రాథమిక విద్యను సైతం చిన్నారులకు అందజేస్తున్నాం. అమ్మ ఆప్యాయతకు నిలయాలుగా అంగన్వాడీ కేంద్రాలు మారుతున్నాయి. అంగన్వాడీ చిన్నారులకు 57 రకాల ఆట వస్తువులు, యూనిఫామ్‌లు ఇస్తున్న ఒకే ఒక్క రాష్ట్రం తెలంగాణ. మన దేశ భవిష్యత్తు అంగన్వాడీ కేంద్రాల్లోనే ఉంది. అందుకే ప్రతి ఒక్క సూపర్‌వైజర్ తన వృత్తి ధర్మాన్ని నిక్కచ్చిగా పాటించాలి' అని సూచించారు మంత్రి సీతక్క. 'ఒక్కో సూపర్‌వైజర్ కింద 25 అంగన్వాడీ కేంద్రాలు ఉంటాయి. అంగన్వాడీ కేంద్రాల్లో ఎక్కడా చిన్న లోపం లేకుండా పర్యవేక్షించాల్సిన బాధ్యత మీదే. నియామక పత్రాలు అందుకొని ఈరోజు నుంచి మీరు మహిళా శిశు సంక్షేమ శాఖలో సూపర్‌వైజర్లుగా పనిచేస్తున్నారు. మీ ఉద్యోగ బాధ్యతల్లో ఇది ప్రాథమిక దశ... ఎలాంటి తప్పటడుగులు వేయొద్దు. పిల్లల భవిష్యత్తు మీ చేతుల్లో ఉంది. తెలంగాణలో పోషకాహార లోపాన్ని నిర్మూలించడంలో సూపర్‌వైజర్లు కీలక పాత్ర పోషించాలి. మెరుగైన, బలమైన తెలంగాణ నిర్మాణంలో మీరంతా భాగస్వాములు కావాలి. అంగన్వాడీ చిన్నారులపై కేవలం సానుభూతి ఉంటే సరిపోదు. అంగన్వాడీ సిబ్బందికి ఎన్నో రకాల ప్రయోజనాలు కల్పిస్తున్నాం' అని మంత్రి సీతక్క పేర్కొన్నారు.

# హరీష్ రావుకు సవాల్ మేరకు సిద్దిపేటకు మంత్రి

**వేంకటేశ్వర స్వామిని దర్శించుకున్న మంత్రి అడ్లూరి**

మాజమంత్రి హరీష్ రావుకు సవాల్ విసిరిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ శనివారం సిద్ధిపేట వెంకటేశ్వర ఆలయానికి వచ్చారు. ఆ స్వామి ఆశిస్సులు కోరుకుంటున్నట్లు చెప్పారు. పేద, బలహీన వర్గాల నుంచి ఎదిగామని.. తమకు పదవులు, ఫామ్‌హౌస్‌లు కాదు ఆత్మగౌరవం ముఖ్యమని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. మంత్రివర్గ సమావేశంలో చర్చకు రాని మాటలు.. మాట్లాడినట్లుగా ఎమ్మెల్యే హరీశ్‌రావు చెప్పటం సరికాదన్నారు. తమను అవమానపరిచేవిధంగా మాట్లాడటం సమంజసం కాదని, ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు. పదేళ్లలో రాష్ట్ర ప్రజలకు మీరేం చేశారో.. 20 నెలల్లో మేము ఏం చేశామో సచివాలయం దగ్గరున్న అంబేడ్కర్ విగ్రహం వద్ద చర్చకు రావాలని సవాల్ విసిరారు. సిద్దిపేటలోని శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయాన్ని శనివారం ఆయన దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడారు. తాము కాంగ్రెస్ జెండాను నమ్ముకుని పనిచేస్తున్నామని, ఏదేమైనా ప్రజాస్వామ్య పద్ధతిలో ముందుకు వెళ్లాలన్నారు. తాము కూడా తెలంగాణ రాష్ట్రం కోసం ఉద్యమించామని, కేవలం 20 నెలల్లో భారాస నాయకులకు ఇంత ఆక్రోశం ఎందుకని ప్రశ్నించారు. వ్యక్తిగత దూషణలు కాకుండా అభివృద్ధిపై మాట్లాడాలని హితవు పలికారు. గత పదేళ్లలో రాష్ట్రంలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని ఆక్షేపించారు. భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం చేసిన అప్పులకు ఇప్పటికీ వడ్డీ కడుతున్నామని చెప్పారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నిక, స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు ఏ పార్టీకి పట్టం కడతారో త్వరలోనే తెలుస్తుందన్నారు. హరీశ్‌రావు తన అనుచరులతో తిట్టించటం బాధగా ఉందని, వెంటనే ఆయన తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# బంగాళాఖాతంలో కొనసాగుతున్న వాయుగుండం

మొదటిపేజీ తరువాయి

గంటకు 7 కిలోమీటర్ల వేగంతో వాయుగుండం కదులుతోందని తెలిపారు. ప్రస్తుతానికి పోర్ట్‌బ్లెయిర్‌కి 440 కిలోమీటర్లు.. విశాఖపట్నానికి 970 కిలోమీటర్లు.. చెన్నైకి 970 కిలోమీటర్లు, కాకినాడకి 990 కిలోమీటర్లు, గోపాల్‌పూర్‌కి 1040 కిలోమీటర్ల దూరంలో వాయుగుండం కేంద్రీకృతం అయిందని వివరించారు. ఇది పశ్చిమ - వాయువ్య దిశగా కదులుతూ, ఆదివారం నాటికి తీవ్ర వాయుగుండంగా.. సోమవారం ఉదయానికి తుపానుగా బలపడే అవకాశం ఉందని పేర్కొన్నారు. మంగళవారం ఉదయానికి తీవ్ర తుపానుగా మారే అవకాశం ఉందని చెప్పుకొచ్చారు. ఉత్తర - వాయువ్య దిశగా కదులుతూ మంగళవారం రాత్రి తీరం దాటే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. మచిలీపట్నం -కళింగపట్నం మధ్య కాకినాడ సమీపంలో తీరాన్ని దాటే అవకాశం ఉందని వివరించారు. తీరం దాటే సమయంలో గరిష్టంగా గంటకు 90 నుంచి 110 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురుగాలులు వీస్తాయని వెల్లడించారు. భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని.. మత్స్యకారులు వేటకు వెళ్లవద్దని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ సూచించారు. ఈ క్రమంలో ఆంధ్రప్రదేశ్‌కి తుపాను ముప్పు పొంచి ఉంది. దూసుకొస్తున్న 'మొంథా' తుపానుగా నామకరణం చేశారు. . రాష్టంలో తీరం దాటే అవకాశం ఉంది. దీంతో ఏపీకి వాతావరణ శాఖ రెడ్ అలెర్ట్ జారీ చేసింది. 26, 27, 28, 29 తేదీల్లో తుపాను చాలా ప్రభావం చూపిస్తుందని వాతావరణ కేంద్రం పేర్కొంది. ఈ నెల 28న సాయంత్రం కాకినాడ సమీపంలో తీవ్రమైన తుపానుగా తీరం దాటే అవకాశం ఉందని అమరావతి వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. ఆ సమయంలో గంటకు 90 నుంచి 110 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయి. విశాఖపట్నం-తిరుపతి వరకూ దీని ప్రభావం ఉండనుంది. హైదరాబాద్ సహా తెలంగాణ లోనూ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఏపీలోని తీర ప్రాంత జిల్లాల్లో ఉన్న విద్యా సంస్థలకు 28, 29 తేదీల్లో సెలవు ప్రకటించాలని వాతావరణ శాఖ అధికారులు సూచించారు. దూర ప్రాంతాలకు వెళ్లే వారు ప్రయాణాలు మానుకోవాలని పేర్కొన్నారు. భారీ వర్షాలు కురవనుండటంతో మచిలీపట్నం, దివిసీమ, విజయవాడ, గుంటూరు, ఏలూరు, గోదావరి జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.

# నిబంధనల ప్రకారం ధాన్యం కొనుగోళ్లు

» వ్యవసాయ విస్తరణ అధికారులు తప్పనిసరిగా కొనుగోలు కేంద్రాలను సందర్శించాలి
» కొనుగోళ్లు, తేమ శాతం తదితర అంశాలపై రైతులకు అవగాహన కల్పించాలి
» క్షేత్ర స్థాయిలో ఇబ్బందులు లేకుండా చూడాలి
» రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంఛార్జి కలెక్టర్ గరీమా అగ్రవాల్
» ధాన్యం కొనుగోలు కేంద్రం పరిశీలన





**కరపత్రం ప్రతినిధి రాజన్న సిరిసిల్ల**
కొనుగోలు కేంద్రాలకు రైతులు తీసుకువచ్చిన ధాన్యాన్ని తేమ శాతం ఆధారంగా, నిబంధనల ప్రకారం కొనుగోలు చేయాలని, వ్యవసాయ విస్తరణ అధికారులు తప్పనిసరిగా కొనుగోలు కేంద్రాలను సందర్శించి, రైతులకు అవగాహన కల్పించాలని రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంఛార్జి కలెక్టర్ గరీమా అగ్రవాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం సిరిసిల్ల మున్సిపల్ పరిధి పెద్దూర్ లో మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆమె క్షేత్ర స్థాయిలో సందర్శించి, కేంద్రంలో రైతుల సౌకర్యార్థం చేపట్టిన ఏర్పాట్లను పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. 17 శాతం తేమ రాగానే ఆలస్యం చేయకుండా కొనుగోళ్ళు ప్రారంభించాలని ఆదేశించారు. వర్షాల నేపథ్యంలో కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యం తడవకుండా అవసరమైన టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని, క్షేత్ర స్థాయిలో రైతులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని ఆమె సూచించారు. వ్యవసాయ విస్తరణ అధికారులు తమ పరిధిలోని కొనుగోలు కేంద్రాలను తప్పకుండా సందర్శించి, రైతులకు వచ్చే సందేహాలను నివృత్తి చేస్తూ, అన్ని అంశాలపై అవగాహన కల్పించాలని అన్నారు. కేంద్రంలోని రిజిస్టర్ లను పరిశీలించి, వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేయాలని సూచించారు. ట్యాబ్ ఎంట్రీ లో తప్పులు దొర్లకుండా చూడాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, అధికారులు ఎవరి బాధ్యతలు వారు సక్రమంగా నిర్వహిస్తే ధాన్యం కొనుగోళ్ళ ప్రక్రియ సజావుగా పూర్తవుతుందని పేర్కొన్నారు. గ్రేడ్ - ఏ రకానికి రూ. 2,389, కామన్ రకానికి రూ. 2,369 ధర ప్రభుత్వం నిర్ణయించిందని వివరించారు. సన్న రకం ధాన్యం క్వింటాలుకు అదనంగా బోనస్ రూ. 500 ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. ఆర్డీఓ లు, తహశీల్దార్లు తప్పనిసరిగా తమ పరిధిలోని కొనుగోలు కేంద్రాలను సందర్శించి, పర్యవేక్షించాలని ఆదేశించారు. క్షేత్ర స్థాయిలో ఏమైనా ఇబ్బందులు ఎదురైతే వెంటనే జిల్లా యంత్రాంగానికి తెలియజేయాలని ఇంచార్జి కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటేశ్వర్లు, పౌరసరఫరాలశాఖ అధికారి చంద్రప్రకాష్, తహశీల్దార్ మహేష్, మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా, మెప్మా ఏఓ మీర్జా ఫసాహత్ అలీ బేగ్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నాగుల చవితి వేడుకలు

**కరపత్రం ప్రతినిధి జ్యోతి నగర్(రామగుండం), అక్టోబర్ 25:**



ఎన్టిపిసిలో కార్తీక మాసం పురస్కరించుకుని నాగుల చవితి వేడుకలు మహిళలు శనివారం ఘనంగా నిర్వహించుకున్నారు.
ఎఫ్.సి.ఐ. అడ్డ రోడ్డు తో పాటు టీటిఎస్ హనుమాన్ టెంపుల్ ఎదురుగా, భీమునిపట్నంలోని చిలకలయ్య గుడి తదితర ప్రాంతాల్లో నాగదేవతకు ప్రత్యేక పూజలు చేశారు. నాగదేవతకు పాలు, పండ్లు, నైవేద్యం సమర్పించి మహిళలు తమ భక్తిని చాటుకున్నారు. నాగదేవత వద్ద బారులు తీరి నిలబడి మహిళలు నాగదేవతను భక్తితో ప్రార్థించారు.

## ఐదవ సెంటర్ అంగన్వాడి కేంద్రంలో గర్భిణీలకు సిమంతాలు చేసిన



- అంగన్వాడి ఉపాధ్యాయురాళ్ళు పాల్గొన్న
- అంగన్వాడి సూపర్వైజర్ వరలక్ష్మి

**కరపత్రం ప్రతినిధి వెల్దుర్తి మాసాయిపేట అక్టోబర్ 25**
మెదక్ జిల్లావెల్దుర్తి మండలం శేరిలా లో గల 5 వ సెంటర్ లో గర్భిణీ స్త్రీలకు సీమంతాలు అంగన్వాడిఉపాధ్యాయురాళ్ళు జరిపించినటువంటి కార్యక్రమానికి అంగన్వాడీ సూపర్ వేజర్ వరలక్ష్మి పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు గర్భంతో ఉన్నప్పుడు అంగన్వాడి ఉపాధ్యాయురాలు చెప్పినటువంటి సూచనలను తప్పకుండా పాటించి నట్లయితే పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంగా ఉంటాడని పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంగా ఉంటారాని గర్భిణీ స్త్రీల ఆరోగ్యాన్ని కూడా కాపాడుకోవాలని గర్భిణులకు తెలియజేశారుఈ కార్యక్రమంలోఅంగన్వాడీ ఉపాధ్యాయురాళ్లు లక్ష్మి ఆయా మంజులగర్భిణీలు, బాలింతలు, గ్రామ మహిళలు పాల్గొన్నారు ఇందులో భాగంగా గ్రామ ప్రజలకు సూపర్ వేజర్ బాల్య వివాహాల గురించి ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పించడం జరిగింది

# అన్నదాత సుఖీభవ!

- నిరుపేదలకు అండగా మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్
- ప్రతిరోజు అన్నదానం.. వివిధ సేవా కార్యక్రమాలు
-నిరుపేదల ఆశీర్వాదంతో దూసుకుపోతున్న చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు







**కరపత్రం ప్రతినిధి వేములవాడ**
కూటి కోసం కోటి తిప్పలు.. అన్నది పెద్దల మాట. అందుకే ఐదు వేళ్లు నోట్లోకి పంపించేందుకు ఎన్నో కష్టాలు పడుతుంటాం. ఎంతోమంది నిరుపేదలు సరైన పనులు దొరక్క పస్తులు ఉంటుంటారు. వారికి అండగా మేమున్నామని మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు నిలుస్తున్నారు.ఎంతో మందికి నిత్యాన్నదానం చేస్తూ ఆత్మబంధువులుగా దగ్గరయ్యారు. 2020లో కరోనా విజృంభణతో ఎంతోమంది ఆకలితో కష్టాలు పడుతుండటం వారిని కలిచివేసింది. అప్పుడే నిరుపేదల,అన్నార్తుల ఆకలిని తీర్చాలని సంకల్పించుకున్నారు. నేటికీ ఐదు సంవత్సరాలు కావస్తున్న అన్నదాన కార్యక్రమాన్ని ఆపకుండా, వర్షాలను సైతం లెక్కచేయకుండా నిరంతర అన్నదానంతో పాటు, పలువురి పుట్టిన రోజు, పెళ్లిరోజు తదితర వేడుకలు సందర్భంగా చీరల పంపిణీ, ఆస్పత్రుల్లో పండ్లు,బ్రెడ్ల పంపిణీ, ఎండాకాలంలో చెప్పుల పంపిణీ, చలికాలంలో చెద్దర్ల పంపిణీ, వర్షాకాలంలో గొడుగుల పంపిణీ, తదితర సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ నిరుపేదల మనసుల్లో నిలిచిపోయారు. అన్నదాన కార్యక్రమాలతో పాటు, పలు సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్న మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులను పట్టణ ప్రజలు, భక్తులు, నిరుపేదలు ఆశీర్వదిస్తున్నారు.

**150 మందికి అన్నదానం**

దాతల సహకారంతో 1646 రోజులుగా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయ పరిసరాల్లో నిరుపేదలకు అనార్తులకు ప్రతిరోజు మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నామని, శనివారం 150 మందికి అన్నదానం చేసినట్లు నిర్వాహకులు మధు మహేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నదాన కార్యక్రమానికి సహకరిస్తున్న దాతల యొక్క ప్రేమాభిమానాలు మరువలేనివని, నిరుపేదల ఆకలిని తీర్చే అదృష్టం మాకు రావడం పూర్వజన్మ సుకృతం అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు వొడ్యాల వేణు, నాగుల చంద్రశేఖర్, పసుల శ్రీధర్, సగ్గు రాహుల్, గొట్టం శ్రీనివాస్ పాల్గొన్నారు.

## దేవదాయ శాఖ కమిషనర్ ను కలిసిన ఆలయ ఈవో



**కరపత్రం ప్రతినిధి వేములవాడ**
హైదరాబాద్ దేవాదాయ శాఖ నూతన కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన ఎస్. హరీష్ ను శనివారం వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ ఈవో ఎల్. రమాదేవి కమిషనర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వేదొక్క ఆశీర్వచనం అందించగా, స్వామివారి శేష వస్త్రంతో పాటు లడ్డు ప్రసాదాన్ని ఆలయ ఈవో అందజేశారు.

## జిల్లా ఇంఛార్జి కలెక్టర్ కు రాజన్న ప్రసాదం

**కరపత్రం ప్రతినిధి వేములవాడ**







రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంఛార్జి కలెక్టర్ గా అదనపు భాద్యతలు స్వీకరించిన గరీమా అగ్రవాల్ కు వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం ఈవో ఎల్.రమాదేవి రాజన్న ప్రసాదం అందజేసారు. శనివారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో జిల్లా ఇంచార్జి కలెక్టర్ ను ఈఓ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి, శాలువాతో సత్కరించారు. ఆలయ అర్చకులు వారికి వేద ఆశీర్వచనం అందజేశారు. అనంతరం రాజన్న ఆలయ విస్తరణ, అభివృద్ధి పనుల పురోగతిని ఈఓ జిల్లా ఇంఛార్జి కలెక్టర్ కు వివరించారు.

# పోలీస్ అమర వీరుల త్యాగాలు మరచిపోలేనివి



- జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్





**కరపత్రం ప్రతినిధి వెల్దుర్తి మాసాయిపేట అక్టోబర్ 25**
పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా, మెదక్ జిల్లా పోలీస్ కార్యాలయంలో రక్తదాన శిబిరాన్ని జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ %-% పోలీస్ అమర వీరుల త్యాగాలు ఎప్పటికీ వృధా కావు. పోలీసులు కేవలం శాంతి భద్రతల పరిరక్షణకే పరిమితం కాకుండా, సేవా కార్యక్రమాల్లో కూడా ఎల్లప్పుడూ ముందుంటారని అన్నారు.జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో, ఆర్మ్డ్ రిజర్వ్ స్థానిక పోలీస్ స్టేషన్ల ఆధ్వర్యంలో, రెడ్ క్రాస్ రక్త నిధిసహకారంతో, జిల్లా పోలీస్కార్యాలయంలోని పరేడ్ గ్రౌండ్‌లో రక్తదాన శిబిరం నిర్వహించబడింది.పోలీస్ అధికారులు, సిబ్బంది, యువత స్ఫూర్తిదాయకంగా పాల్గొని స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. అనంతరం జిల్లా ఎస్పీ అదనపు ఎస్పీ ఎస్. మహేందర్ , రక్తదానం చేసిన సిబ్బందిని వ్యక్తిగతంగా కలుసుకుని అభినందించారు. అలాగే వారికి పండ్లు సర్టిఫికేట్లు అందజేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, రక్తదానం ద్వారా మనం ప్రాణాలను కాపాడగలం. రక్తదానంపై ఉన్న అపోహలను నమ్మకుండా ప్రతి ఒక్కరు ముందుకు రావాలి. పోలీస్ సిబ్బంది తమ ఆరోగ్యంపై కూడా శ్రద్ధ వహించాలి అని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ ఎస్. మహేందర్ మెదక్ డీఎస్పీ ప్రసన్న కుమార్ ఏఆర్ డీఎస్పీ రంగ నాయక్ , సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ కృష్ణమూర్తి ఎస్బీ ఇన్‌స్పెక్టర్ సందీప్ రెడ్డి మెదక్ టౌన్ ఇన్‌స్పెక్టర్ మహేష్, ఆర్ఐలు శైలేందర్ రామకృష్ణ ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది, నిమ్స్ హాస్పిటల్ సిబ్బంది, రెడ్ క్రాస్ సభ్యులు స్థానిక యువత పాల్గొన్నారు.

## సంగారెడ్డిలో కల్యాణ లక్ష్మి , షాదీ ముబారక్ చెక్కుల పంపిణి

**కరపత్రం ప్రతినిధి సంగారెడ్డి**
సంగారెడ్డి నియోజక వర్గంలో కల్యాణ లక్ష్మి , షాదీ ముబారక్ లబ్ధిదారులకు చెక్కుల పంపిణి చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా ముఖ్య అతిథిగా హాజరై టీజీఐఐసీ ఛైర్పర్సన్ తూర్పు నిర్మలా జగ్గారెడ్డితో కలసి పంపిణి చేశారు. నియోజక వర్గంలోని కంది మండలంలో 41 మంది, కొండాపూర్ మండలం 83, సదాశివపేట46, సంగారెడ్డి మండలంలోని171 మంది మొత్తం 341 మంది లబ్దిదారులకు 3కోట్ల 41 లక్షల 39 వేల 556 రూపాయల కల్యాణ లక్ష్మి , షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు వారు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ జిల్లా అదనపు కలెక్టర్ చంద్ర శేఖర్, ఆర్డిఓ రాజేందర్, ఇతర ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గోన్నారు.




23

## డ్రగ్స్ కు యువత దూరంగా ఉండాలి

**కరపత్రం ప్రతినిధి మంథని అక్టోబర్ 23**
మంథని: డ్రగ్స్, మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలని కాకతీయ పాఠశాల ప్రిన్సిపాల్ ప్రదీప్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం మంథని పట్టణం కాకతీయ హై స్కూల్ విద్యార్థిని, విద్యార్థులు ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు కో కరీకులర్ యాక్టివిటీలో భాగంగా డ్రగ్స్ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఫిర్యాలికి ముఖ్యఅతిథిగా పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ సాగర్ పాల్గొని ప్రసంగించారు. డ్రగ్స్ అవగాహన ర్యాలీ నిర్వహించడం చాలా సంతోషకరమైన విషయమని ఆయన తెలిపారు. పాఠశాల ప్రిన్సిపల్ ప్రదీప్ రెడ్డి మాట్లాడుతూ... యువత మత్తు పదార్థాల జోలికి ఎట్టి పరిస్థితుల్లో వెళ్లకూడదని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ రవి, కిరణ్ రెడ్డి, శ్రావణ్ రెడ్డి, పావని, స్రవంతి,




పోలీస్ ఉన్నత అధికారులు, కాకతీయ పాఠశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించిన జిల్లా గ్రంధాల శాఖ చైర్మన్ సుహాసిని

**– శివంపేట పిఏసిఎస్ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి**




**కరపత్రం ప్రతినిధి వెల్దుర్తి మాసాయిపేట అక్టోబర్ 25**
మెదక్ జిల్లా శివంపేట్ మండల్ పిల్లుట్ల గ్రామంలో కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్పర్సన్ చిలుముల సువాసిని రెడ్డి . పిఏసిఎస్ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి . ప్రముఖ సంఘ సేవకులు కాంగ్రెస్ నాయకులు బండారి గంగాధర్ శనివారం నాడు వరి ధాన్యం కేంద్రాలను ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని పలు గ్రామాలలో వరి ధాన్యం కేంద్రాలను ప్రారంభించడం జరిగిందని దళారులకు నమ్మి మోసపోకుండా రైతులు వరి ధాన్యం కేంద్రాలలోనే తూకం వేయాలని రైతు పండించిన పంటకు వచ్చినరూపాయలనుప్రభుత్వమే వారి బ్యాంక్ ఖాతాలో జమ చేయడం జరుగుతుంది వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి. మధు ఏ ఈ ఓ మౌనిక. కాంగ్రెస్ పార్టీ నాయకులు బండారి కిష్టయ్య. బిజీ ఆర్ యువసేన అధ్యక్షులు కుమ్మరి నాగరాజు.బండారి ముత్యాలు. బండారి నాగేష్. గుల్లయ్య గారి రాములు. పిల్లి చంద్రయ్య. కమ్మరి అశోక్. పిల్లి వెంకటయ్య. విద్యా కమిటీ మాజీ చైర్మన్ పిల్లి మధు. పిల్లి నరేష్. బండారి సాయికిరణ్. మండల నాయకులు గ్రామ పెద్దలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఏఎంసీ చైర్మన్



**కరపత్రం ప్రతినిధి వేములవాడ**
వేములవాడ రూరల్ మండలం నూకలమర్రి గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వేములవాడ మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ రైతు రాజ్యమైన కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే సన్నాలకు 500 రూపాయలు బోనస్ గా ఇవ్వడం జరిగిందని, రైతులు పండించిన వరి ధాన్యానికి మద్దతు ధర చెల్లిస్తూ చివరి గింజ వరకు కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వేములవాడ రూరల్ అధ్యక్షులు వకుళాభరణం శ్రీనివాస్, మాజీ ఎంపీపీ రంగు వెంకటేష్, మార్కెట్ డైరెక్టర్ పాలకుర్తి పర్శరాములు,మాజీ ఎంపీటీసీ బొడ్డు శంకరమ్మ రాములు, ఎదురుగట్ల మాజీ సర్పంచ్ సోయినేని కరుణాకర్, వేములవాడ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రొమాల ప్రవీణ్, నూకలమర్రి మాజీ సర్పంచ్ పిట్టల వెంకటేష్, సీనియర్ సివిల్ కోర్ట్ ఏజిపి బొడ్డు ప్రశాంత్ కుమార్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సోమినేని బాలు,ఎస్సి సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏడపెల్లి అనిల్, నాగుల మల్లయ్య, వేములవాడ సొసైటీ ఇంచార్జ్ లక్ష్మన్, సొసైటీ డైరెక్టర్ గుగులోత్ బాలవ్వ,వీర్యానాయక్ గ్రామ రైతులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో బాధపడుతున్న బాధితులను పరామర్శించిన

**– జిల్లా గ్రంధాలయ చైర్మన్ సుహాసిని రెడ్డి**
**– పిఏసిఎస్ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి**




**కరపత్రం ప్రతినిధి వెల్దుర్తి మసాయిపేట అక్టోబర్ 25**
మెదక్ జిల్లా శివంపేట మండలం పిల్లుట్ల గ్రామంలో గత కొన్ని రోజుల క్రితం నుండినుండి అనారోగ్యంతో బాధపడుతున్న రెండు కుటుంబాలు. బండారి ఎల్లయ్య. పిల్లి మారుతి వారి నివాసానికి వెళ్లి పరామర్శించిన మెదక్ జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్పర్సన్ చిలుముల సుహాసిని రెడ్డి కాంగ్రెస్ నాయకులు ప్రముఖ సంఘ సేవకులు బండారి గంగాధర్ . పిఏసిఎస్ చైర్మన్ చింతలవెంకటరామిరెడ్డి రెండు కుటుంబాలనుపరామర్శించడం జరిగింది. మాతోని ఎలాంటి సహాయ సహకారాలు ఉన్న మేము అందుబాటులో ఉండి మీ ఆరోగ్యానికి సహాయ సహకారాలు అందిస్తామని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి. బి జి ఆర్ యువసేన అధ్యక్షుడు కుమ్మరి నాగరాజు.కాంగ్రెస్ నాయకులు బండారి కిష్టయ్య. బండారి ముత్యాలు. బండారి నాగేష్. గుల్లయ్య గారి రాములు. బోను లింగం. పిల్లి వెంకటయ్య. విద్యా కమిటీ మాజీ చైర్మన్ కిల్లి మధు. బండారి సాయి కిరణ్. పిల్లి నరేష్. తదితరులు పెద్దలు పాల్గొన్నారు.

# రక్తదానం చేసిన సామాజిక సేవకుడు



**కరపత్రం ప్రతినిధి గోదావరిఖని అక్టోబర్ 25:**
అత్యవసర సమయంలో సామాజిక సేవకుడు మేరుగు శ్రీనివాస్ రక్తదానం చేసి తన సామాజిక స్పృహను చాటాడు. 8వ కాలనీకి చెందిన వసంత అనే మహిళకు గోదావరిఖని సింగరేణి హాస్పిటల్ లో సర్జరీ కి అత్యవసరం ఏ పాజిటివ్ బ్లడ్ అత్యవసరంగా కావాల్సి ఉంది. విషయం తెలుసుకున్న సామాజిక సేవకుడు మేరుగు శ్రీనివాస్ హుటాహుటిన హాస్పిటల్ కి వెళ్లి తను ఏ పాజిటివ్ బ్లడ్ ఇవ్వడం జరిగింది. రక్తదానం చేసిన మేరుగు శ్రీనివాస్ ను డాక్టర్లు, మహిళ కుటుంబ సభ్యులు అభినందించారు.

# ఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఓపెన్ హౌస్ కార్యక్రమం



**కరపత్రం ప్రతినిధి గోదావరిఖని అక్టోబర్ 25:**
పోలీస్ అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలలో భాగంగా శనివారం పెద్దపల్లి జిల్లా గోదావరిఖని 1 టౌన్ పోలీస్ స్టేషన్ లో విద్యార్థిని విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసులు ఉపయోగిస్తున్న టెక్నాలజీ గురించి, పౌరులు పొందాల్సిన సేవలు, డయల్ 100, షీ టీం, సైబర్ క్రైమ్, డ్రంక్ అండ్ డ్రైవ్ వల్ల జరిగే నష్టాల గురించి, రిసెప్షన్, స్టేషన్ రైటర్, వి హెచ్ ఎఫ్ సెట్, టెలికాన్ఫరెన్స్, ఆన్ లైన్ ఎఫ్ఐఆర్, పార్టు మ్యాప్, ఆయుధాలు భద్రపరచు రూమ్, సీసీ కెమెరాల కమాండ్ కంట్రోల్ రూమ్, మైనర్ డ్రైవింగ్ చేయవద్దని, మోటర్ వాహనాల చట్టాల గురించి, వివిధ రకాల బందోబస్తు గురించి, సమాజంలో పోలీసుల పాత్ర, కర్తవ్యాలపై విద్యార్థులకు సమాచారం అందిస్తూ, నేర నివారణలో పోలీసుల పాత్రను వివరించి విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కల్పించారు. నేరస్తులను ఫింగర్ ప్రింట్ విధానం ద్వారా గుర్తుపట్టే టెక్నాలజీ, ఫ్రెండ్లీ పోలీసింగ్ పై అవగాహన కల్పించారు. ఏదైనా నేరం జరిగినప్పుడు వెంటనే పోలీస్ వారికీ సమాచారం అందించాలని, ఏదైనా సమస్య ఉంటే నేరుగా పోలీస్ స్టేషన్ కి వచ్చి ఫిర్యాదు చేయాలనీ, ఏదైనా సమస్యతో వచ్చే బాధితులకు కార్పొరేట్ స్థాయిలో భరోసా, నమ్మకం కలిగే విధంగా పోలీస్ స్టేషన్ లో రిసెప్షన్ సెంటర్లను ఏర్పాటు చేసి బాధితుల సమస్య తెలుసుకొని వారు చెప్పిన సమస్యను తెలుసుకొని వారిని పై అధికారులను కలిపించడం త్వరితగతికన సమస్య పరిష్కారానికి చట్టపరిధిలో చూడడం జరుగుతుందని, అదేవిదంగా ఈ కార్యక్రమం వచ్చిన విద్యార్థినీ విద్యార్థులు ఇంటికి వెళ్లగా తమ తల్లిదండ్రులకు కుటుంబ సభ్యులకు, బంధువులకి, చుట్టుపక్కల వారికి ఏదైనా సమస్య ఉంటే నేరుగా పోలీస్ స్టేషన్కు వెళ్లి ఫిర్యాదు చేయాలని పోలీసులు ఎప్పుడు ప్రజల రక్షణ కోసమే ఉన్నారని వారికీ తెలియచేయండి అని సూచించారు. చదువు ఒక్కటే విద్యార్థుల జీవితాలను మారుస్తుందని విద్యార్థిని, విద్యార్థులు ఉన్నత చదువులు చదివి తల్లిదండ్రులకు గొప్ప పేరు తీసుకురావాలని తెలియజేశారు.

# నవభారతి ప్రైవేట్ లిమిటెడ్ సంస్థను ప్రారంభించిన మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ.





**కరపత్రం ప్రతినిధి కరీంనగర్ అక్టోబర్ 25**
కరీంనగర్ జిల్లా కేంద్రంలో శనివారం రోజున హెూమ్ కేర్ ప్రొడక్ట్స్ నవభారతి ప్రైవేట్ లిమిటెడ్ సంస్థను మానకొండూర్ ఎమ్మెల్యే కవంపల్లి సత్యనారాయణ చేతుల మీదుగా మదర్ డిపోను ఘనంగా ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవభారత్ ప్రొడక్ట్స్ అందరూ వాడాలని, మిగతా ప్రొడక్ట్స్ కంటే తక్కువ ధరలతో కొనుగోలుదారులకు సరసమైన ధరలకు అందుబాటులో ఉన్నాయని అన్నారు. వీటిలో హెూమ్ కేర్, కార్ కేర్, హౌస్ కీపింగ్ , డిస్పోజబుల్ ప్రొడక్ట్స్ అందుబాటులో ఉన్నాయని మార్కెట్లో రన్నింగ్ లో ఉన్న అన్ని ప్రొడక్ట్స్ కంటే తక్కువ ధరలకు ఎక్కువ ఆరోగ్యాన్ని, శుభ్రతను అందజేస్తుందని, డి మార్ట్ లాంటి కంపెనీలు పెద్దపెద్ద సిటీలలోనే అవైలబుల్ గా ఉన్నాయని, నవభారతి కంపెనీ తెలంగాణ మొత్తం చిన్న చిన్న మండలాలలో సైతం అవైలబుల్ గా ప్రజలకు అందుబాటులో ఉంటుందని అన్నారు. మిగతా ప్రాడక్టుల కంటే నవ భారతి ప్రొడక్ట్స్ వన్ ప్లస్ వన్ ఆఫర్ పైన సగం ధరకే వస్తాయని పర్యావరణానికి కానీ, ఆరోగ్యానికి కానీ, హాని కలగకుండా ఈ ప్రొడక్ట్స్ ఉన్నాయని అన్నారు, ప్రభుత్వం మేకిన్ ఇండియా విధానాన్ని ఫాలో అవ్వాలని వేరే దేశం వస్తువులని వాడకుండా మన దేశంలో తయారైనటువంటి వస్తువులను వాడి ఆరోగ్యంగా ఉండాలని అలాగే ఈ కంపెనీ నిరుద్యోగులకు కూడా అవకాశం కల్పిస్తుందని, ఈ సంస్థ తెలంగాణ అంతా సప్లై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, ఎం ఎల్ సీ జీవన్ రెడ్డి, దొడ్డే సుందరం, మహమ్మద్ నవీద్ భాష, పంకజ్ సింగ్ రాజ్ పుట్, నవ భారత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఇప్పటివరకు గురుకులాల్లో 110 మంది విద్యార్థులు చనిపోయారు

**– శ్రీవర్షిత అనే అమ్మాయి సూసైడ్ చేసుకుని చనిపోయింది ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి**
**– బిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్**






**కరపత్రం ప్రతినిధి హుజురాబాద్ అక్టోబర్ 25**
శ్రీవర్షితను టార్చర్ చేసిన స్కూల్ ప్రిన్సిపాల్, వార్డెన్‌ను సస్పెండ్ చేయాలి తెలంగాణ భవన్‌లో ప్రెస్‌మీట్ నిర్వహించిన ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

**కౌశిక్ రెడ్డి మాట్లాడుతు**
శ్రీవర్షిత అనే అమ్మాయి వంగర గురుకుల స్కూల్‌లో సూసైడ్ చేసుకుని చనిపోయింది
మంత్రి పొన్నం ప్రభాకర్ హుస్నాబాద్ నియోజకవర్గ పరిధిలో వంగర గురుకుల స్కూల్ వస్తుంది
శ్రీవర్షిత హుజురాబాద్ నియోజకవర్గానికి చెందిన అమ్మాయి
ఒక్కో విద్యార్థిపైన కేసీఆర్ లక్షా 25 వేలు ఖర్చు పెట్టి గురుకులాలు ఏర్పాటు చేశారు
శ్రీవర్షిత స్కూల్‌లో టాపర్
శ్రీవర్షితను స్కూల్ ప్రిన్సిపల్, వైస్ ప్రిన్సిపల్ వేధించారు
స్కూల్‌లో ఉన్న గ్రాసరీస్ ప్రిన్సిపల్, వైస్ ప్రిన్సిపల్ తీసుకువెళ్తుంటే శ్రీవర్షిత చూసింది
శ్రీవర్షితను విపరీతంగా టార్చర్ చేశారు
6:30 గంటలకు ఫోన్‌లో తల్లిదండ్రులతో మాట్లాడి 7:30 గంటలకు సూసైడ్ చేసుకుంది
శ్రీవర్షిత డెడ్ బాడీని ట్రాక్టర్‌లో తీసుకువెళ్లారు

– ఇప్పటివరకు గురుకులాల్లో 110 మంది విద్యార్థులు చనిపోయారు
రేవంత్ రెడ్డికి కేసీఆర్, కేటిఆర్, హరీష్ రావుపై కోపం ఉంటే వాళ్లపై పగ తీర్చుకోండి
శ్రీవర్షితను టార్చర్ చేసిన స్కూల్ ప్రిన్సిపాల్, వార్డెన్‌ను సస్పెండ్ చేయాలి
శ్రీవర్షిత కుటుంబానికి కోటి రూపాయలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి
మంత్రులు కాంట్రాక్టులు, పైసల కోసం కొట్లాట సరిపోతుంది
సీఎం తుపాకీ ఇచ్చారని మంత్రి కుమార్తె అంటున్నారు
మంత్రి నియోజకవర్గంలో శ్రీవర్షిత అనే అమ్మాయి చనిపోతే ప్రభుత్వం స్పందించలేదు
కాంగ్రెస్, బీజేపీ వాళ్ళు సోషల్ మీడియాలో ట్రోల్స్ చేస్తున్నారు
ఇష్టం ఉన్నట్లు మాట్లాడితే, ట్రోల్స్ చేస్తే వారి తోలు ఇస్తా జాగ్రత్త
ప్రిన్సిపాల్‌ను సస్పెండ్ చేయకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తాము
సైదాపూర్ స్కూల్‌లో విద్యార్థులను ఎలుకలు కరిస్తే పట్టించుకున్న నాధుడు లేడు
గురుకుల ప్రిన్సిపాల్స్,టీచర్ల దగ్గర సీఎం రేవంత్ రెడ్డి పైసలు తీసుకుంటున్నారా ప్రభుత్వాన్ని ప్రశ్నించిన హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి బిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

# సరస్వతి శిశు మందిర్ విద్యార్థులకు బహుమతుల ప్రధానం.



**కరపత్రం ప్రతినిధి కరీంనగర్ అక్టోబర్ 25**
శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో కెమిస్ట్రీ వారోత్సవాల సందర్భంగా పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేయడం జరిగింది.

ప్రథమ బహుమతి మడికొండ వెంకటేష్, ద్వితీయ బహుమతి పెంట్కర్ రామ్ చరణ్, తృతీయ బహుమతి గుంజి వైష్ణవి లకు కేప్టెన్ బుర్ర మధుసూదన్ రెడ్డి, రిటైర్డ్ ఎస్. ఆర్. ఆర్. డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపల్ విద్యార్థులకు బహుమతులు అందజేస్తూ మాట్లాడుతూ సైన్స్ మన నిత్య జీవితము తో ముడిపడి ఉందని, జీవితంలో రాణించాలంటే ప్రశ్నించడం నేర్చుకోవాలని అన్నారు. మన ఉజ్వల భవిష్యత్తు మన చేతుల్లోనే ఉంటుందని, ఇష్టపడి చదివితే సులభంగా విజ్ఞానాన్ని పొంది, ఆశించిన ఫలితాలను సాధించవచ్చని తెలిపారు. రసాయనశాస్త్రం పరమాణువు, అణువుల్లో అద్భుతమైన రహస్యాలు దాగున్నాయని,వాటిని శోధించి అధ్యయనం చేస్తే మంచి వైజ్ఞానిక పరిజ్ఞానం పొందగలుగుతారని తెలిపారు.

ఇట్టి కార్యక్రమంలో ఇంజనీర్ కోల అన్నారెడ్డి, మేచినేని దేవేందర్ రావు, చిపిరిశెట్టి సత్యనారాయణ, ప్రధానాచార్యులు సముద్రాల రాజమౌళి పాల్గొన్నారు.

గెలుపొందిన విద్యార్థులను డాక్టర్ చక్రవర్తుల రమణాచారి, ఎలగందుల సత్యనారాయణ, డాక్టర్ నాళ్ల సత్య విద్యాసాగర్, గట్టు శ్రీనివాస్, రాపర్తి శ్రీనివాస్, కొత్తూరి ముకుంద%శీ%, గోలి పూర్ణచందర్, డాక్టర్ ఎలగందుల శ్రీనివాస్, పులాల శ్యామ్, నడిపెల్లి దీన్ దయాల్, అప్పిడి వకులాదేవి తదితరులు అభినందనలు తెలియజేశారు.

# భరోసా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో అందుల పాఠశాలలో దుస్తులు పంపిణీ

**కరపత్రం ప్రతినిధి కరీంనగర్ అక్టోబర్ 25**



భరోసా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో స్థానిక కరీంనగర్ లో గల అందుల పాఠశాలలో బిర్లా ఓపెన్ మైండ్స్ డైరెక్టర్ దాసరి ప్రశాంత్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా అందుల పాఠశాలకు పిల్లలకు దుస్తులు , పండు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భరోసా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు అక్కినపల్లి నాగరాజు, సభ్యులు కంకటి అనూప్ , కంకటి సృజన్ , అరుణ్, రేవిక్, అందుల పాఠశాల ప్రిన్సిపాల్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు